

స్టూడెంట్ అసెంబ్లీకి వెళ్లిన విద్యార్థినికి సన్మానం

ప్రజాశక్తి- లింగసముద్రం

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన స్టూడెంట్ అసెంబ్లీకి స్థానిక ఉన్నత పాఠశాల నుండి పాఠశాల నుండి ఎంపికైన యేసుపోగు గ్లోరీ ని పాఠశాల తరపున ఘనంగా సత్కరించారు. శుక్రవారం పాఠశాల జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమ్మడిశెట్టి మాధవరావు, మొగిలిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే సూర్య ప్రకాష్ రావు, పేరెంట్స్ కమిటీ చైర్మన్ రవి శాలువా కప్పి మెమొంటోనీ అందజేశారు. నియోజకవర్గం స్థాయిలో ప్రతిభ కనబరిచి స్టూడెంట్ అసెంబ్లీకి పాఠశాల నుండి విద్యార్థి వెళ్లడం అభినందనీయమని విద్యార్థినికి సహకరించిన ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేస్తున్నట్లు హెచ్ఎం మాధవరావు చెప్పారు. విద్యార్థులు పోటీ తత్వం పెంచుకున్నప్పుడే అద్భుత ఫలితాలు వస్తాయన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

విద్యార్థిని సన్మానిస్తున్న దృశ్యం

నిన్న "మొంథా"..నేడు 'దిత్వా"..!

- 16,022 ఎకరాల్లో నారు, నాట్లు దెబ్బ
- ఇరిగేషన్‌కు రూ.4.50 కోట్లు నష్టం
- పొంగుతోన్న వాగులు..వంకలు
- ప్రాజెక్టులు నిండుకుండ

బంగాళఖాతంలో ఎర్పడ్డ అల్పపీడనం తీవ్ర తుపాన్‌లు నెల్లూరు జిల్లా ప్రజలను, రైతులను అతలా కుతం చేశాయి..నిన్న మొంథాతుపాన్ కారణంగా సుమారు రూ.104 కోట్లు నష్టం జరిగింది. దీని నుంచి తేరుకోక ముందే దిత్వా తుపాన్ కారణంగా జిల్లా వ్యాపితంగా నారుమళ్లు దెబ్బతిన్నాయి. జిల్లాలోని 19 మండలాల్లో 188 గ్రామాల్లో నష్టం జరిగినట్లు అధికారులు అంచనాలు తయారుచేశారు. సుమారు 12,135 మంది ప్రజలు తుపాన్ ప్రభావానికి గురయ్యారు. నెల్లూరు నగరంతోపాటు జిల్లా వ్యాపితంగా అనేక గ్రామాలు, ప్రాంతాలు నీటిలోనే ఉన్నాయి. సర్వేపల్లి నియోజకవర్గంలో పెద్ద ఎత్తున నారుమళ్లు దెబ్బతిన్నాయి. రైతులకు ఉచితంగా విత్తనాలు సరఫరా చేయాలని ఎంఎల్ఎ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి వ్యవసాయశాఖ మంత్రి అచ్చంనాయుడుకు లేఖ రాశారు. రైతులను ఆదుకోవాలని వైసిపి నేతల కాకాణి గోవర్ధన్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులు, ప్రజలను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ సిఎంను కోరారు. అధికారులు జిల్లా వ్యాపితంగా అంచనాలు తయారుచేసే పనిలో ఉన్నారు.

పొలాలను పరిశీలిస్తున్న ఎంఎల్ఎ సోమిరెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు జిల్లాను ఇటీవల కాలంలో తుపాన్లు ప్రజలు, రైతులను తీవ్రంగా నష్టపరిచాయి. ఇటీవల వచ్చిన మొంథాతుపాన్ కారణంగా జిల్లాలో సుమారు రూ.104 కోట్లు నష్టం జరిగింది. ఇది ఇంకా అందకముందే దిత్వా మళ్లీ విరుచుకుపడింది. సర్వేపల్లి నియోజవర్గంలో రైతులు పెద్ద ఎత్తున నష్టపోయారు. మూడు రోజులు కుండపోత వర్షంతో నెల్లూరు నగరంతోపాటు, సర్వేపలి, మనుబోలు, వెంకటాచలం,, టిపి గూడూరు, ఇందుకూరు పేట తదితర ప్రాంతాల్లో వరదలు, వర్షపు నీటితో అనేక ప్రాంతాలు నీట మునిగాయి. మరో వైపు సోమశిల, కండలేరు ప్రాజెక్టుల్లోని నీరుభారీగా చేరింది. కిందకు నీటిని విడుదల చేస్తున్నారు. రెండు ప్రాజెక్టులు నిండుకుండలా మారాయి,. కలెక్టర్ హిమాన్షు శుక్లా జిల్లాలో పర్యటించారు. సర్వేపల్లిలో ఎంఎల్ఎ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పర్యటించి ప్రజలకు భరోసా కల్పించారు. తుపాన్ తీరం దాటినా భారీ వర్షాలు అతలాకుతలం చేశాయి.. నెల్లూరు నగరంలో తప్పగిరి కాలనీ, జనార్దన్‌రెడ్డి కాలనీ, చంద్రబాబునగర్, వైఎస్ఆర్ నగర్,తోపాటు అనేక లోతట్టు ప్రాంతాలు పూర్తిగా నీటమునిగాయి. శుక్రవారం సాయంత్రానికి కొంత తెరపిచ్చింది. జనం ఊపిరి పీల్చుకున్నారు.

16,022 ఎకరాల్లో నారు, నాట్లుకు దెబ్బ..!

దిత్వా తుపాన్ కారణంగా గత కొద్ది రోజులుగా కురిసిన భారీ వర్షాలకు జిల్లావ్యాపితంగా నారుమళ్లు దెబ్బతిన్నాయి. ఐదు రోజులు నీరు నిల్వలు ఉండడంతో కండలేరు జలాశయం తీవ్రంగా నష్టం తీవ్రంగా ఉంది. జిల్లా వ్యాపితంగా వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. కండలేరు పొంగడంతో సర్వేపల్లిలోని మనుబోలు, వెంకటాచలం, ముత్తూకూరు, టిపి గూడూరు, పొదలకూరు గ్రామాల్లో తీవ్ర నష్టం జరిగింది. వ్యవసాయ అధికారుల లెక్కల ప్రకారం 6997 మంది రైతులు తీవ్రంగా నష్టపోయారు.

పొలాలను పరిశీలిస్తున్న కాకాణిగోవర్ధన్‌రెడ్డి

అధికారులు తయారుచేసిన ప్రాథమిక అంచనా ప్రకారం జిల్లాలోని 19 మండలాల్లో 188 గ్రామాలు దెబ్బతిన్నాయి. సుమారు 12,135 మంది ప్రజలు తుపాన్ ప్రభావానికి గురయ్యారు. సుమారు 16 వేల ఎకరాల్లో నారు, నాట్లు దెబ్బతిన్నాయి. 55 ఇళ్లు పడిపోయాయి. ఇందులో 10 పూరిగుడెసులున్నాయి. నెల్లూరునగరంలో 1.2 కిలో మీటర్లు రోడ్లు దెబ్బతిన్నాయి. సుమారు రూ.45 లక్షలు నష్టం జరిగింది. జిల్లా వ్యాపితంగా 85 ఇరిగేషన్ పనులు దెబ్బతిన్నాయి. సుమారు రూ.4.5 కోట్లు నష్టం జరిగింది. 33 కెవి పీడర్స్ 14, 11 కెవి పీడర్స్ 45, తోపాటు విద్యుత్ శాఖకు భారీగా నష్టం జరిగింది.

ఉచితంగా విత్తనాలు ఇవ్వండి-సోమిరెడ్డి

దిత్వా తుపాన్ కారణంగా జిల్లాలో సర్వేపలి నియోజకవర్గంలోని పొదలకూరు., వెంకటాచలం, ముత్తుకూరు, సర్వేపల్లి, టిపి గూడూరు ప్రాంతాల్లో రైతులు తీవ్రంగా నారు, నాట్లు దెబ్బతిన్నాయని, రైతులు తీవ్రంగా నష్టపోయారని సర్వేపలి ఎంఎల్ఎ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తెలిపారు. ఈ విషయమై వ్యవసాయశాఖ మంత్రి అచ్చంనాయుడుకు లేఖ రాశారు. రైతులకు ఉచితంగా వరి విత్తనాలు సరఫరాచేయాలని కోరారు.

నీటిలో ఉన్న ఇళ్లను పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

నీట మునిగిన ఇళ్లు

పరిశీలించిన సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-న్లూరు: నెల్లూరు సిటీ నియోజకవర్గ పరిధిలోని 53వ డివిజన్ గాంధీ గిరిజన కాలనీ లోతట్టు ప్రాంతంలో సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు నాయకులు పర్యటించి బాధితులను పరామర్శించారు. పరిస్థితి తీవ్రతను నెల్లూరు నగరపాలక సంస్థ అధికారులతో మాట్లాడి తెలియజేశారు.ఈ సందర్భంగా సిపిఎం నెల్లూరు నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, నగర కమిటీ సభ్యులు కత్తి పద్మ స్థానిక ప్రజలు మాట్లాడారు. 53వ డివిజన్ పరిధిలోని గాంధీ గిరిజన కాలనీలోని లోతట్టు ప్రాంతంలో గత కొన్నేళ్లగా ఇదే పరిస్థితి నెలకొని ఉందని అన్నారు. భారీ వర్షాలు ఉన్న పరిస్థితులలో ముందస్తు చర్యలు చేపట్టి ఉంటే ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ఉండేవన్నారు. తూతూ మంత్రంగా నామమాత్రపు చిన్న మోటార్ పెట్టి ప్రత్యామ్నాయ చర్యలు అని చెప్పడం విచారకరమని అన్నారు. గత ఆరు నెలల క్రితం స్థానిక ప్రజలతో కలిసి సిపిఎం నాయకులు నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ కు అర్జీ ఇవ్వడం జరిగిందని అన్నారు. రాబోవు వర్షాకాలంలో పడే ఇబ్బందులను ముందుగానే అధికారులు దష్టికి తీసుకువెళ్లిన ఏ చర్యలు తీసుకోలేదని వాపోయారు. ఇప్పటికైనా యుద్ధప్రాతిపదికన నీట మునిగిన ఇల్లు బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని సహాయక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి గడ్డం శ్రీనివాసులు రెడ్డి, స్థానిక నాయకులు సత్యం,వెంగయ్య, సురేష్, రాముడు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

బిపిసిఎల్ పబ్లిక్ హియిరింగ్

..సిపిఎం నేతల అర్ధరాత్రి అరెస్టు ..అక్రమ అరెస్ట్‌పై ఖండన

ప్రజాశక్తి-ఉలవపాడు

కందుకూరు నియోజకవర్గం గుడ్లూరు మండలం, చేవూరులో బీపీసీల్ కంపెనీ ఏర్పాటుకు రైతుల వద్దనుండి భూసేకరణ చేసేందుకు శుక్రవారం కలెక్టర్ హిమాన్షు శుక్లా గ్రామ సభ జరిపి ప్రజాభిప్రాయ నిర్వహిచారు.ఈ సందర్భంగా జరిగే గ్రామ సభలో రైతుల తరపున పాల్గొని బలవంతపు భూసేకరణకు వ్యతిరేకిస్తారని నెపంతో సిపిఎం నేతలను,ఆందోళనకారులను గురువారం అర్ధరాత్రి, శుక్రవారం తెల్లవారుజామున కందుకూరు, గుడ్లూరు మండల పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. చేవూరు లో గ్రామసభ ముగిసే వరకు ఉలవపాడు పోలీస్ స్టేషన్ లో సిపిఎం నేతలను మధ్యాహ్నం 3 గంటల వరకు తమ కస్టడిలోనే ఉంచారు. అనంతరం విడుదల చేశారు. చేవూరులో ప్రజల అభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకోకుండా రైతుల వద్ద బలవంతంగా భూ సేకరణ చేయటాన్ని సిపిఎం కందుకూరు నియోజకవర్గ నాయకులు వ్యతిరేకించారు. పోలీసులు ముందస్తుగా అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఖండించారు. భూ సేకరణ సభ కు 450 మంది పోలీసుల పహారాతో జరిపారని, వీరిలో యూనిఫామ్ 250 మంది మఫ్టీలో సివిల్ డ్రెస్ లో ఉన్నారని సిపిఎం ఉలవపాడు ప్రాంతీయ కమిటీ కార్యదర్శి జీ.వీ.బీ కుమార్ ఆరోపించారు.గ్రామసభ కు ప్రజలు తక్కువగా ఉండడంతో మఫ్టీలో ఉన్న పోలీసులతోనే గ్రామసభ జరిపారని జి.వి.బి కుమార్ ప్రభుత్వాన్ని విమర్శించారు. ఇదేనా ప్రజాభిప్రాయ సేకరణ అంటే అని విమర్శ చేశారు. అరెస్ట్ చేసిన వారిలో,సిపిఎం ఉలవపాడు ప్రాంతీయ కమిటీ కార్యదర్శి, జీ.వీ.బీ కుమార్, కందుకూరు సిపిఎం కార్యదర్శి ఎస్.ఏ.గౌస్ బాషా, సిపిఎం గుడ్లూరు ప్రాంతీయ కమిటీ కన్వీనర్ జి. వెంకటేశ్వర్లు, ఇరువూరి.ఉపేంద్ర బాబు, గోచిపాతల.జక్రయ్య(చక్రి) కాకు.మల్లికార్జున, మిరియం.వెంకట్రావు, రావూరు, తదితరులు అరెస్టు చేసిన వారిలో ఉన్నారు. సిపిఎం నేతలను అక్రమ అరెస్ట్‌చేయడాన్ని జిల్లా కార్యదర్శి మూలం రమేష్ ఖండించారు.

5వ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-నెల్లూరు: జిల్లాలో జరుగుతున్న ఐదవ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్ కోరారు. శుక్రవారం నగరంలోని ఆవాజ్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఈ మహాసభలకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనారిటీల సమస్యలపై 2002 ఉమ్మడి తెలుగు రాష్ట్రంల్లో పారంభమైన ఆవాజ్ (మైనారిటీ డెవలప్మెంట్ ఫోరం) అభివృద్ధి, భద్రత, లౌకికత్వం మూడు అంశాలు పనిచేస్తుందన్నారు. గత 23 సంవత్సరాల నుంచి జిల్లా లో పనిచేస్తుందన్నారు. వక్ఫ్ భూముల అంశంపై, మహమ్మద్ లకు బిసి-ఇ సర్టిఫికెట్ల సమస్య పై, మైనారిటీ సబ్సిడీ లోన్ల విషయంపై, మైనారిటీలకు తగిన బడ్జెట్ కేటాయింపుల, జిల్లా లో మైనారిటీ గురుకుల పాఠశాల, షాదీ మంజిల్లు

అంశాలపై ఏప్రభుత్వం ఉన్నప్పటికి రాజీలేని పోరాటలు చేశామన్నారు. 7వ తేదీ ఆదివారం నగరంలోని 54వ డివిజన్లో భగత్ సింగ్ కాలనీ వద్ద ఉన్న టిడ్కో అపార్ట్మెంట్లలో ఉన్న కమ్యూనిటీ హాల్ లో జిల్లా మహాసభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా మహాసభలో భాగంగా ఉదయం 10గంటలకు వెంకటేశ్వర వద్ద నుంచి ర్యాలీ ఉంటుందని అందరూ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. విలేకరుల సమావేశంలో ఆవాజ్ జిల్లా కోశాధికారి షేక్ చాన్ బాషా, జిల్లా కమిటీ సభ్యులు షేక్ చాన్ బాషా,షేక్ రియాజ్, సయ్యద్ రవూఫ్, షేక్ చాన్ బాషా, షేక్ ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

నిర్బంధాలతో భూమిపూజ సరికాదు

-గృహనిర్బంధాలు..అక్రమ అరెస్టులు దుర్మార్గం
-సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

ప్రజాశక్తి-నెల్లూరు: ప్రజాభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకోకుండా కూటమి ప్రభుత్వం బలవంతంగా భూసేకరణ చేసి భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం, ఈ కార్యక్ర మానికి ప్రజలు,వామపక్ష పార్టీ లు, ప్రజాసంఘాలు, మేధా వులు ఎక్కడ అడ్డుతగులు తారో అన్న ఆలోచనతో నాయ కులను గృహ నిర్బంధాలు, అక్రమ అరెస్టులకు పాల్పడటం దుర్మార్గమని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ అన్నారు. పోలీసుల చర్యలను ఖండిస్తూ నెల్లూరు నగరంలోని డాక్టరు రామచంద్రారెడ్డి భవన్‌లో విలేకర్ల సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో గత ప్రభుత్వ పాలనలో, కూటమి ప్రభుత్వం పాలనలో అధికారంలోకి వచ్చిన రోజు నుంచి జిల్లాలో రామాయపట్నం, రావూరు, కరేడు, రుద్రకోట తదితర ప్రాంతాల్లో భూసేకరణ చేపట్టారని, అయితే కరేడు ప్రాంత ప్రజలు, రైతాంగం ప్రభుత్వం చేస్తున్న భూసేకరణ కార్యక్రమాన్ని వ్యతిరేకించారన్నారు. ఆ సమయంలో ప్రభుత్వం వెనకడుగు వేసిందని, ప్రస్తుతం రావూరులో భూమి పూజ పేరుతో కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. ఆ కార్యక్రమానికి ప్రజలు అడ్డుతగులుతారన్న ఆలోచనతో ప్రభుత్వం ముందస్తుగా కందుకూరు ప్రాంతానికి చెందిన సిపిఎం నాయకులను అరెస్టు చేయడం, గృహ నిర్బంధం చేయడం దుర్మార్గమన్నారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గౌస్, కుమార్, రావూరు ప్రాంతానికి చెందిన మరో ఇద్దరు నాయకులను, కరేడు ప్రాంతానికి చెందిన మరో ఇద్దరిని పోలీసులు అరెస్టు చేయడం దారుణమన్నారు. పోలీసు చర్యలను సిపిఎం జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ప్రభుత్వం ఇటువంటి చర్యలకు పాల్పడటం సరైన పద్ధతి కాదన్నారు. అదే విధంగా రుద్రకోట, మరికొన్ని ప్రాంతాలల్లో సిపిఎం నాయకులైన పి.మాల్యాద్రి, రామకృష్ణను హౌస్ అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. ప్రభుత్వం నిర్బాందాల పేరుతో భూసేకరణ, భూమి పూజ కార్యక్రమాలు నిర్వహించడం సరైన విధానం కాదన్నారు. ప్రభుత్వం చేసే కార్యక్రమాల పట్ల ప్రజలు, ప్రజాసంఘాలు, ప్రజాతంత్రవాదులు, వామపక్షపార్టీలు తమ అభిప్రాయలు తెలియజేసేందుకు అవకాశం ఉందని, వాటిని పరిగణలోకి తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.అందుకు విరుద్దంగా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటూ ప్రజల గొంతకను నొక్కే ప్రయత్నం చేయడం సరికాదన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, ఎం.పుల్లయ్య, ఎస్కె రెహనాబేగం, తుళ్లూరు గోపాల్ పాల్గొన్నారు.

పంటకాలువ పూడిక తీసేందుకు చర్యలు

ప్రజాశక్తి-నెల్లూరు:సంగం బ్యారేజి నుంచి నెల్లూరు చెరువుకు నీరు వెళ్లేందుకు ఉన్న పంట కాలువ పూడికతీసేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. శుక్రవారం ఆ సంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య, పొదలకూరు మండలం, రైతు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు నీలం కొదండరామిరెడ్డి, వెంకటశేషయ్య, పొదలకూరు మండలం సిపిఎం నాయకులు అల్లాడి గోపాల్ తదితరులు ఈ పంట కాలువను పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకర్లతో వారు మాట్లాడుతూ ఈ పంట కాలువ ప్రాంతం అంతా ఆక్రమణలకు గురై ఉందని, పూడిక తీసేందుకు వీలు లేకుండా పోయి కాలువ రూపురేఖలు మారిపోయి ఉందన్నారు. దీని వల్ల విరువూరు, మహ్మదాపురం, తాటిపర్తి, వెలికంటిపాళెం, గొల్లకందుకూరు, సజ్జాపురం, కొత్త వెల్లంటి , సౌత్‌మోపూరు గ్రామ రైతులు పలు ఇబ్బందులకు గురౌతున్నారన్నారు. జిల్లా అధికార యంత్రాంగం సమస్యను పరిశీలించి చర్యలు తీసుకోవాలన్నారు. మండల అధికారులు స్పందించి పూర్తి స్థాయిలో సర్వే నిర్వహించి పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందజేయాలన్నారు. అదే విధంగా కాలువ పరిసర ప్రాంతాలల్లో ఆక్రమణలు తొలగించి కాలువ పూడిక తీసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బి.మనోహర్, గోపాల్‌రెడ్డి, పి.జనార్ధన్, టి.రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

మెరిట్ విద్యార్థులకు నగదు బహుమతులు

ప్రజాశక్తి-లింగసముద్రం:పాఠశాలలో గత విద్యా సంవత్సరంలో ప్రతిభ ఘనపరిచిన విద్యార్థిని విద్యార్థులకు పూర్వం పాఠశాలలో పనిచేసిన గణిత ఉపాధ్యాయులు నీలకంఠశాస్త్రి జ్ఞాపకార్థం వారి శిష్యులు ఎన్నారై కదిరి పార్థసారథి గత 25 సంవత్సరాలుగా అందిస్తున్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమ్మడిశెట్టి మాధవరావు చెప్పారు. శుక్రవారం కమ్మిశెట్టి రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నగదు బహుమతులను అందజేశారు.నగదు బహుమతులు వారి సోదరులు కదిరి నరసింహారావు సుమారు 50వేల రూపాయలు అందజేశారు. పదవ తరగతిలో మొదటి రెండవ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు కదిరి వెంకటరావు మొదటి బహుమతిగా 7500 రూపాయలు రెండవ బహుమతిగా ఐదువేల రూపాయలు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఎస్.ఎం.సి చైర్మన్ రవి సభ్యులు, ఉపాధ్యాయులు,దాతలు పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బహుమతులు అందుకుంటున్న దృశ్యం

మెట్రో నగరాలకు ధీటుగా కందుకూరు

ప్రజాశక్తి-కందుకూరు:ఎస్ఆర్ఎలైట్ హబ్‌యునెక్స్ సెలోన్ ను ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శుక్రవారం ప్రారంభించారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకి ఎస్ఆర్ సంస్థల అధినేత సన్నారెడ్డి సురేష్ రెడ్డి కుటుంబం ఘన స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ మెట్రో నగరాలకు దీటుగా కందుకూరులో ఇటువంటివి ఏర్పడటం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రజలకు మెరుగైన సౌకర్యం తోపాటు ప్రతీనిత్యం నిత్య నూతనమైన సేవలు అందించాలని నిర్వాహకులు సురేష్ రెడ్డికి సూచించారు. రాబోవు రోజుల్లో కూడా నూతన పద్ధతులలో పలు వ్యాపారాలకు నాంది పలుకుతూ మెరుగ్గా రాణించాలని వారికి తెలిపి అభినందించారు. కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు,వివిధ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

విఆర్ఎలకు కనీస వేతనం అందజేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు:గ్రామరెవెన్యూ సహాయకులకు కనీస వేతనంగా రూ.26 వేలు అందజేయాలని గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. శుక్రవారం కలెక్టరేట్ ఎదుట గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు కె.పెంచలనరసయ్య మాట్లాడుతూ నామినేలుగా పనిచేస్తున్న వారిని విఆర్ఎలుగా గుర్తించాలని, అర్హులైన వారికి ప్రమోషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు లచ్చయ్య, ఓబులేసు మాట్లాడుతూ రెవెన్యూశాఖలో సుధీర్ఘ కాలం నుంచి చాలా తక్కువ వేతనాలతో విఆర్ఏలు పనిచేస్తున్నారన్నారు. విఆర్ఏలు, పార్ట్ టైం ఉద్యోగులు రాత్రి పగలు తేడా లేకుండా పనిచేస్తున్నారన్నారు. గత 8 ఏళ్లుగా విఆర్ఎలకు ప్రభుత్వం వేతనం ఒక్క రూపాయి కూడా పెంచలేదన్నారు. గత 17 నెలలుగా విఆర్ఎల న్యాయమైన సమస్యలకు ప్రభుత్వం పరిష్కారం చూపించాలని వినతి చేస్తున్నా స్పందించకపోవడం దారుణమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విఆర్ఎలందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి పే స్కేలు అమలు చేస్తుందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విఆర్ఎల న్యాయమైన సమస్యలకు పరిష్కారం చూపించాలన్నారు. విఆర్ఓ, అటెండర్, రికార్డు అసిస్టెంట్, నైట్ వాచ్మేన్ పోస్టులను విఆర్ఎల చేత భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. నామినీలుగా పనిచేస్తున్న వారిని విఆర్ఏలుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం నాయకులు కలెక్టర్ కార్యాలయంలోని డిఆర్ఓకు వినతిపత్రం అందజేసి తమ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో విఆర్ఎల సంఘం నాయకులు ఫరీదు, భాస్కర్ , చిరంజీవి, పెంచలయ్య, మస్తాన్, పద్మ, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న నాయకులు

రిటైర్డ్ ఉద్యోగినికి సన్మానం

ప్రజాశక్తి-నెల్లూరు:రామతీర్థం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తూ ఇటీవల ఉద్యోగ విరమణ చేసిన హెల్త్ నర్స్ కొండా ఝాన్సీ రాణి అభినందన మహోత్సవం ఎన్‌జివో హోంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏపి హంస జిల్లా అధ్యక్షులు చేజర్ల సుధాకర్, గౌరవాధ్యక్షులు ఆర్ ఇందిరాలు మాట్లాడుతూ 37 సంవత్సరాలుగా వైద్య ఆరోగ్య శాఖలో విశిష్ట సేవలు అందించి నవంబర్‌లో ఉద్యోగ విరమణ చేసిందని, ఆమె సేవలు మరువలేనివన్నారు.

ఘనంగా మెగా పేరెంట్స్ డే

నెల్లూరు మాట్లాడుతున్న మంత్రి నారాయణ

గుడ్లూరురూరల్‌లో

కందుకూరులో

ప్రజాశక్తి-నెల్లూరు

విద్యార్థి స్థితిగతులను చర్చించుకొని, తద్వారా విద్యార్థుల సమగ్రాభివ ద్ధికి తల్లితండ్రులు ఉపాధ్యాయుల సమావేశాలు దోహదపడతాయని రాష్ట్ర పురపాలక, పట్టణాభివ ద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు.శుక్రవారం ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించిన ఉపాధ్యాయులు - తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం (మెగా పి టి యం 3.0) లో భాగంగా నగరంలోని యం ఎస్ యం ఉన్నత పాఠశాల, ఆర్ ఎస్ ఆర్ హైస్కూల్, మూలపేట బాలికల పాఠశాల, వి ఆర్ పాఠశాలల్లో మంత్రి నారాయణ పాల్గొన్నారు. వి ఆర్ పాఠశాల లో చిన్నారులతో కలసిపోయి వారితో నేలపై కూర్చుని మంత్రి భోజనం చేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మూడోసారి మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ నిర్వహించు కొంటున్నా మన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 61,000 విద్యా సంస్థల్లో, 74,96,228 మంది విద్యార్థులు, 3,32,770 మంది ఉపాధ్యా యులు, 1,49,92,456 తల్లితండ్రులు ఈ సమావేశాల్లో పాల్గొంటున్నారని వివరించారు. దాతల సహకారంతో నగరంలోని అన్ని పాఠశాలలను అంతర్జాతీయ ప్రమాణాలతో వచ్చే విద్యాసంవత్సరానికి పూర్తి చేస్తామన్నారు. పేదరికాన్ని జయించాలంటే చదువు ఒకటే మార్గమన్నారు. కార్యక్రమంలో నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, మున్సిపల్ కమీషనర్ నందన్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు .

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

తల్లికి వందనం పథకం ద్వారా 32606 మంది విద్యార్థు ల తల్లుల అకౌంట్లలో రూ.42.38 కోట్లు జమ చేసినట్లు సర్వేపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఎస్ఎస్ఆర్ జిల్లా పరిషత్ హైస్కూలు, నాయుడు దశరథరామిరెడ్డి ప్రభుత్వ జూ నియర్ కళాశాల ఆవరణలో శుక్రవారం మెగా పేరెంట్ టీ చర్స్ మీటింగ్ (పిటీఎం) జరిగింది. ఈ కార్యక్రమంలో చంద్రమోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంట్లో ఎంత మంది ఉంటే అందరికీ తల్లికి వందనం పథకం అమలుపై ఆనం దం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. . .కార్యక్రమంలో టీ డీపీ నాయకులు బొమ్మి సురేంద్ర, కొణతం రఘుబాబు, సొసైటి చైర్మన్ సన్నారెడ్డి సురేష్ రెడ్డి, సోమిరెడ్డి శ్రీనివా సులు రెడ్డి, రాపర్ల మ ల్లిఖార్జున్ నాయుడు మన్నెం జి తేంద్ర గౌడ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రు లు పాల్గొన్నారు.ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

మండలంలోని సౌత్ ఆములూరు మం డల పరిషత్ మోడల్ పాఠశాలలో శుక్రవారం అత్యంత ఘనంగా మెగా పేరెంట్స్ డే నిర్వహించారు. ఉపాధ్యా యులు షేక్. అహ్మద్ బాషా పర్యవేక్షణలో ఈ కార్యక్ర మం జరిగింది. పాఠశాల ఈ సందర్భంగా పూర్వ విద్యా ర్థి డాక్టర్ మద్దిన రామయ్య, మంజులమ్మ దంపతుల వి రాళం రూ6.5 లక్షలతో నిర్మించిన స్టేజిని డాక్టర్ రామ య్య స్థానిక నేతలు పూర్వ విద్యార్థులతో కలిసి ప్రారం భించారు. ఈ సందర్భంగా డాక్టర్ రామయ్య. మాట్లాడు తూ అన్ని దానాల కంటే విద్యా దానం ప్రధానమన్నారు. సమావేశంలో గ్రామ సర్పంచ్ చెరుకూరి సరళ కుమారి, ఉప సర్పంచ్ చావా సుధారాణి, మాజీ సర్పం చ్ చావాకోటయ్య నాయుడు, చావా రమేష్ నాయుడు, పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులు స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజాశక్తి వలేటివారిపాలెం

మండలంలోని చుండి మోడల్ స్కూల్, వలేటివారిపాలెం ఉన్నత పాఠశాలలో శుక్రవారం వైభవంగా తల్లిదండ్రులు టీచర్స్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వలేటివారిపాలెం హై స్కూల్ హెచ్ఎం కమల్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు తల్లిదండ్రులకు పలు సలహాలు సూచనలు తెలియజేశారు. అనంతరం విద్యార్థులకు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలలో టీచర్లు చెప్పిన పాఠాలను సాయంత్రం పిల్లలు ఇంటికి రాగానే వాళ్ళ చేత విద్యా బోధన చేయించాలని తెలిపారు. అంతేకాకుండా విద్యార్థులకు క్రమశిక్షణ అలవర్చేలా చూడాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులతో పాటు గ్రామ పెద్దలు కాకుమాను ఆంజనేయులు, గుత్తా తిరుపతయ్య, కొచ్చర్ల కోటేశ్వరరావు, చుండి మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ శ్రీ వెంకటేశ్వర నాయకులు పాల్గొన్నారు

ప్రజాశక్తి-లింగసముద్రం

మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో మెగా తల్లిదండ్రుల సమావేశం శుక్రవారం అత్యంత కోలాహలంగా జరిగింది. ఈ సమావేశానికి తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పూర్వ విద్యార్థులు, దాతలు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముందుగా తరగతి ఉపాధ్యాయులు తల్లిదండ్రులతో వారి పిల్లల ప్రగతిని సమీక్షించారు. అనంతరం తల్లిదండ్రుల సమావేశం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమ్మడిశెట్టి మాధవరావు అధ్యక్షతన జరిగింది..మండల విద్యాశాఖ అధికారులు కనుపర్తి మాల్యాద్రి,ఎమ్. వి. శివకుమార్ పాల్గొని మాట్లాడారు.గ్రామ సర్పంచ్ పులి రాఘవులు ఎస్.ఎం.సి.చైర్మన్ దగ్గు వెంకట రమేష్,వైస్ చైర్మన్ ఏ.కుమారి, పూర్వ విద్యార్థులు కదిరి నరసింహారావు, ఉమ్మడిశెట్టి నాగేశ్వరరావు పాల్గొన్నారు.ముందుగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఈ తల్లిదండ్రుల సమావేశం ఆవశ్యకతను, ప్రభుత్వం విద్యారంగానికి, ఇస్తున్న ప్రాధాన్యత విద్య యొక్క ఆవశ్యకతను, తల్లిదండ్రులు తీసుకోవలసిన జాగ్రత్తలు, పాఠశాలలో ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు, దాతలు అందిస్తున్న సహకారం మొదలగు వాటి గురించి వివరించారు.

పజాశక్తి-కందుకూరు

శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ కందుకూరు వారి ఆధ్వర్యంలో కందుకూరులోని శ్రీ గాయత్రి విద్యా పరిషత్ డిగ్రీ కాలేజీలో అంతర్జాతీయ స్వచ్ఛంద దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా యువజన అధికారి ఏ మహేంద్ర రెడ్డి ,కళాశాల ప్రిన్సిపాల్ పోలిశెట్టి గీతా శ్రీనివాసరావు,ఆర్. వెంకటేశ్వర్లు, శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు రవ్వా శ్రీనివాసులు,సభ్యులు,కోట వెంకటేశ్వర్లు,కొత్త నరేంద్ర కుమార్ హాజరయ్యారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏ. మహేంద్ర రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా సేవాభావం కలిగిఉండాలని,సమాజానికి నిస్వార్థంగా సేవ చేసే స్వచ్ఛంద సేవకులను గౌరవించడం ఈరోజు ముఖ్య ఉద్దేశం అని అన్నారు. మనం చేసే సేవ చిన్నదా లేక పెద్దదా అనేది ముఖ్యం కాదు సమాజం మార్పు కోసం చేసే ప్రతి చిన్న సహాయం కూడా ఎంతో విలువైనదని అన్నారు.ఈ కార్యక్రమం గురించి రవ్వా శ్రీనివాసులు, ఆర్. వెంకటేశ్వర్లు,పి.గీతా శ్రీనివాసరావు,కోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎవరైతే తమ సొంత లాభం చూసుకోకుండా ఇతరుల కోసం లేదా సమాజం కోసం తమ సమయాన్ని , శక్తిని వెచ్చించి సేవ చేసే వాళ్లే స్వచ్ఛంద సేవకులు అని,మీరు కూడా ఏదో ఒక రూపంలో సమాజానికి సేవ చేయాలని కోరుకుంటూ ప్రపంచ స్వచ్ఛంద దినోత్సవం శుభాకాంక్షలు తెలుపుతున్నామని అన్నారు. అనంతరం అంతర్జాతీయ స్వచ్ఛంద దినోత్సవం గురించి విద్యార్థులకు వ్యాసరచన పోటీలు,నిర్వహించి విజేతలకు ప్రముఖుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు కోవూరు రోడ్డు లోని కృష్ణ నగర్ లోని మండల పరిషద్ ప్రాథమిక పాఠ శాలలో మెగా పేరెంట్ టీచర్స్ సమావేశం జరిగింది.ఈ కార్యక్రమంలో కో ఆప్టెడ్ మెంబెర్ గా మంచిరాజు మురళీ పాల్గొనుట జరిగినది. నేటి తెలుగుదేశం ప్రభుత్వం విద్య వ్యవస్థ ను అభివృద్ధి పరిచే క్రమంలో విద్యార్థిని,విద్యార్థులకు కావలసిన సదుపాయాలు కల్గిస్తున్నదని, వాటిని ఉపయోగించుకొని మంచి క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలు అందుకోవాలని మురళి మోహన్ కోరారు. తల్లితండ్రులు కూడా వారికి ఇస్తున్న రూ. 14000 కూడా పిల్లల అవసరాలకి వాడుతు వారి అభివృద్ధి కి సహకరించాలని తగు సూచనలిచ్చారు. కార్యక్రమంలో పాఠ శాల ప్రధానోపాధ్యాయురాలు పి. లక్ష్మీ , ఉపాధ్యాయురాలు టి. భారతి స్కూల్ కమిటీ చైర్మన్, కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్ఎ ప్రశాంతిరెడ్డి

చెరువు కట్టలకు మరమ్మతులు

- ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి-కోవూరు : కోవూరు నియోజకవర్గంలో ఉన్న చెరువు కట్టలకు రూ.10లక్షలతో మరమ్మతులు చేస్తున్నట్లు ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తెలిపారు. భారీ వర్షాలతో ముంపునకు గురైన పట్టణంలోని కోవూరు చెరువు కట్ట కాలనీలో శుక్రవారం పర్యటించారు. వర్షం వల్ల చెరువు పొంగి సమీపంలోని కాలనీలోని గుడిస్సేల్లోకి నీరు చేరడంతో పేద గిరిజనులు పడుతున్న ఇబ్బందులపై ప్రజాశక్తిలో కాలువల్లో గుర్రపుడెక్క.. పొలాలు మునక.. ఆందోళనలో ప్రజలు శీర్షికన గురువారం కథనం ప్రచురితమైంది. దాంతో ఎంఎల్ఎ స్పందించారు. కాలనీలో పర్యటించి అక్కడ నీటిలో మునిగిన గృహలను పరిశీలించి సుమారు 70 కుటుంబాలను ప్రభుత్వ పాఠశాలలో ఉన్న పునరావాస కేంద్రాలకు తరలించాలని మండలాధి కారులను ఆదేశించారు. ప్రతి ఒక్కరికీ ఇంటి నిర్మాణం చేపట్టిన తరువాత వారిని ఇక్కడ నుంచి తరలించాలన్నారు. కానీ కోవూరు చెరువు ప్రధాన తూము గుర్రపుడెక్కతో నిండి పోవడంతో నీరు సక్రమంగా పారడం లేదని, ఉపాధి పథకంలో పనులు చేయుటకు కూలీలు రారని రైతులు చెబుతున్నారు. ఎంఎల్ఎ మాత్రం వారి గోడును పట్టించుకోకపోవడం గమణార్హం. కనీసం నీట మునిగిన పొలాలను కూడా ఆమె పరిశీలన చేయలేదని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ఆమె నీట మునిగిన వరి నారు, నాట్లు దెబ్బతిన్న రైతులకు కనీసం నష్ట పరిహారం అందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు కోరుకుంటున్నారు. ఎంఎల్ఎవెంట పెన్నాడెల్టా చైర్మెన్ గోపిరెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు ఇంతా మల్లారెడ్డి, అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, రావణమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సహకారంతోనే అభివృద్ధి

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

దామరమడుగు గ్రామానికి ఒక చరిత్ర ఉందని ప్రజల సహకారంతోనే ఆ గ్రామంలో పలు అభివృద్ధి పనులు జరిగాయని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ పేర్కొన్నారు. మండలంలోని దామరమడుగు గ్రామం పుచ్చలపల్లి సుందరయ్య కళ్యాణ మండపం లో శుక్రవారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామ్రేడ్ జక్కా వెంకయ్య ఇదే గ్రామంలో ఉండి పలు సేవా కార్యక్రమాలు అందించి ఇక్కడ నుంచే ఎంఎల్ఎగా గెలిచి పరిసర ప్రాంత గ్రామ ప్రజలకు ఇళ్ల స్థలాలను అందించడం జరిగిందన్నారు. అప్పటినుండి గ్రామస్తులే పాఠశాల దగ్గర నుంచి కళ్యాణ మండపం, బ్యాంకు లాంటి అభివృద్ధి పనులు ప్రజల సహకారాలతోనే జరిగాయన్నారు. ఈ సంవత్సరం ప్రారంభం దశలో దామరమడుగు గ్రామం మెయిన్

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్

రోడ్డు నుంచి పాఠశాల మీదుగా పంచాయతీ రోడ్డు మంజూరు కాగా పంచాయతీరాజ్ మాకు సంబంధం లేదని తెలపడం జరిగిందన్నారు. ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్ వారు అధికార పార్టీ ఒత్తిడి వల్ల కాలయాపన చేస్తూ ఎటు తేల్చలేకపోయారన్నారు. గ్రామస్తులు కలెక్టర్ ఓ.ఆనంద్‌ను కలిసి రోడ్డు గురించి వివరించారు. సానుకూలంగా స్పందించిన ఆయన సంబంధిత అధికారులను మందలించి సిమెంటు రోడ్డును ప్రారంభించమని తెలపడం జరిగిందన్నారు. అనంతరం కలెక్టర్ బదిలీ అవ్వగా అప్పటి నుండి సిమెంట్ రోడ్డు పని నాయకులు కానీ, అధికారులు కానీ పట్టించుకోలేదన్నారు. గ్రామస్తులు చేసేది ఏమి లేక శ్రమదానంలో భాగంగా విరాళాలు సేకరించి రోడ్డు పనులను ప్రారంభించగా టిడిపి నాయకులు అడ్డుకున్నారన్నారు. స్వచ్ఛందంగా విరాళాలు సేకరించి అభివృద్ధి పనులు చేస్తున్న గ్రామస్తులకు సహకరించకుండా అడ్డు కోవడం సబబు కాదని ఆయన మండిపడ్డారు. కోవూరు ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తమ నాయకులకు వివరించి సిమెంట్ రోడ్డు పనికి సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మంగళ పుల్లయ్య, జిల్లా కమిటీ సభ్యులు జొన్నలగడ్డ వెంకమరాజు, దామరమడుగు శాఖ కార్యదర్శి జి.సురేష్, ఎంపిటిసి చెంచయ్య, తదితరులున్నారు.

పొట్టేపాలెం కలుజుపై చర్యలు చేపట్టాలి

ప్రజాశక్తి-నెల్లూరు

భారీ వర్షాలకు పొట్టేపాలెం కలుజుపై నీళ్ల పెన్నానదిలోకి విపరీతంగా ప్రవహిస్తుండడంతో పక్కన తాత్కాలికంగా నిర్మించిన సర్వీసు రోడ్డు తెగిపోయి నెల్లూరు మండలానికి ఐదు నియోజక వర్గాల ప్రజలకు రాకపోకలు ఆగిపోయాయని తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని చిన సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆలూరు తిరుపాలు పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం కలుజుపై విపరీతంగా ప్రవహిస్తున్న నీటి ప్రవాహం, తెగిపోయిన సర్వీస్ రోడ్డును పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వాహనాలలో ప్రయాణించే ప్రయాణికులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ప్రజలు ఎన్ని ఇబ్బందులు పడుతున్నా పాలకులకు గానీ అధికారులకు గానీ పట్టడం లేదన్నారు. ఇప్పటికైనా నాయకులు, అధికారులు స్పందించి యుద్ధ ప్రాతిపదికన కలుజు పక్కన నిర్మించిన తాత్కాలిక రోడ్డును పునరుద్ధరించాలని, ప్రయాణికుల రాకపోకలకు ఇబ్బంది కలిగించకుండా చేయాలని కోరారు. నాయకులు ఎన్నికల్లో కోట్లాది రూపాయల ఖర్చు పెడతారని కానీ కేవలం

కలుజు ఉధృతిని చూపుతున్న సిపిఎం నాయకులు

రూ.2 లక్షలతో ఈ సర్వీస్ రోడ్డు వేయొవచ్చన్నారు. గతంలో సిపిఎం ఆధ్వర్యంలో రెండు సార్లు ధర్నా నిర్వహించినప్పటికీ, జిల్లా కలెక్టర్‌కు అనేకసార్లు వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ, రూరల్ ఎంఎల్ఎ శ్రీధర్ రెడ్డి అసెంబ్లీలో అడిగినప్పటికీ ఇంతవరకు బ్రిడ్జి నిర్మాణం చేపట్టలేదని, దాంతో అనివార్యంగా సర్వీసు రోడ్డు పైనే ప్రయాణికులు ప్రయాణిస్తున్నారని, ప్రస్తుతం ఈ సర్వీస్ రోడ్డు నీళ్ళ ప్రవాహానికి కొట్టుకుపోయిందన్నారు. ఇప్పటికైనా కలుజు నీళ్ళ ప్రవాహానికి తెగిపోయిన సర్వీసు రోడ్డును వెంటనే పునరుద్ధరించి 5 నియోజకవర్గాల ప్రజల రాకపోకలకు ఇబ్బంది లేకుండా చేయాల్సిందిగా కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు ముత్యాల నాగయ్య, విరువూరు వెంకట రమణయ్య, బక్క కిష్టయ్య, బద్దిపూడి వీరరాఘవయ్య, ఎడపల్లి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా మహాసభలను జయప్రదం చేయండి..

ప్రజాశక్తి-ఉదయగిరి : డిసెంబర్ 7వ తేదీ జరిగే జిల్లా ఆవాజ్ 5వ మహాసభలను జయప్రదం చేయాలని ఉదయగిరి ఆవాజ్ మండల కమిటీ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లిం మైనార్టీ నాయకులు అవాజ్ కమిటీ సభ్యులు సానుభూతిపరులు అందరూ పాల్గొని ఈ కార్యక్రమమని జయప్రదం చేయాలని కోరారు. ఈ మహాసభలో ముస్లిం మైనార్టీల భవిషత్ వారు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలకు కార్యాచరణ రూపొందించడం జరుగుతుందన్నారు. ముస్లిముల అభివృద్ధి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో అవాజ్ కమిటీ సభ్యులు నాయక్, రసూల్, షఫీర్, ఖాజావలీ, మసీద్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కోటి సంతకాల సేకరణ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు మండలం బందారుపల్లి గ్రామంలో శుక్రవారం కూటమి ప్రభుత్వం తీసుకున్న మెడికల్ కళాశాలల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా వైసిపి కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని వైసిపి నియోజకవర్గ పంచాయతీరాజ్ విభాగ కన్వీనర్ బొమ్మిరెడ్డి రవికుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయివేటీకరణ ప్రతిపాదన విరమించుకోకపోతే వైసిపి తరపున పోరాటాలను ఉధృతం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు బొమ్మిరెడ్డి వెంకట్ రెడ్డి, బోయలచిరువెళ్ల సర్పంచ్ బోలిగర్ల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ సుబ్బారెడ్డి, గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

వర్షాలకు దెబ్బతిన్న పంటలు పరిశీలన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు మండలంలోని పేరారెడ్డిపల్లి గ్రామం పొలాల పరిధిలోని భారీ వర్షాలకు దెబ్బతిన్న శనగ, మొక్కజొన్న పొలాలను మండల వ్యవసాయ అధికారి కె.కిషోర్ బాబు పరిశీలించారు. ప్రస్తుత దిత్వా తుఫాను భారీ వర్షాల వల్ల ఆత్మకూరు మండలంలో 70 ఎకరాల శనగ పంట 170 ఎకరాల మొక్కజొన్న, 50ఎకరాల పొగాకు పంట, 300 ఎకరాలకు సపోట వరి నారుమడులు దెబ్బతినే అవకాశం ఉందని, ప్రాథమికంగా సర్వేపై అధికారులకు నివేదిక ఇచ్చినట్లుగా మండల వ్యవసాయ అధికారి కిషోర్‌బాబు తెలియజేశారు.

సిఎం సహాయనిధి చెక్కులు అందజేత

ప్రజాశక్తి-కావలి: కావలి నియోజకవర్గంలో వివిధ వ్యాధుల చికిత్సల కారణంగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా భారీస్థాయిలో సహాయం అందిస్తున్నట్టు కావలి ఎంఎల్ఎ కావ్య కృష్ణారెడ్డి తెలిపారు. శుక్రవారం కావలి పట్టణంలోని టిడిపి కార్యాలయంలో 37మంది లబ్ధిదారులకు రూ.26,18,395 విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎంఎల్ఎ అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ, "ఇప్పటి వరకు కావలి నియోజకవర్గం నుండి వచ్చిన 1125 అప్లికేషన్లలో 796 మందికి రూ.6,85,24,977 విలువైన చెక్కులను పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో కావలి పట్టణ అధ్యక్షుడు గుత్తికొండ కిషోర్, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబూరావు, కావలి రూరల్ మండలం అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, బోగోలు మండలం అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరావు, దగదర్తి మండలం అధ్యక్షులు అల్లం హనుమంతరావు, టిడిపి సీనియర్ నాయకులు పొట్లూరి శ్రీనివాసులు, పట్టణ మహిళా అధ్యక్షురాలు అర్షియా బేగం, నియోజకవర్గ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు షేక్ అఫ్సర్, జనసేన పట్టణ అధ్యక్షులు బొల్లు హరి, ఏగూరి పండురంగేశ్వర్, కరణం హరి, దావులూరి దేవకుమార్, కావలి రూరల్ మండలం ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకటేశ్వర్లు, పల్లేరి కిరణ్ కుమార్, ఉన్నగిరిశిల సుధాప్రకాష్, టిడిపి నాయకులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

దాసరిపల్లిలో విపిఆర్ నేత్ర వైద్యసేవలు

ప్రజాశక్తి-ఉదయగిరి : నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విపిఆర్ నేత్ర బస్సు శిబిరంలో అందిస్తున్న సేవలు పట్ల ప్రజలు వారిని అభినందిస్తున్నారని మాజీ సర్పంచ్ సయ్యద్ జమీర్ బాషా మొహిద్దీన్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విపిఆర్ ఉచిత నేత్ర సేవలపై ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని మండలంలోని గండిపాలెంలో 1వ తేదీ మొదలై రోజు ప్రారంభించి 5వ రోజు 5వ తేదీ దాసరిపల్లిలో చేరుకుందన్నారు. ఈ ఉచిత నేత్ర సేవలతో గ్రామంలో అంధకారం తొలగించాలని వారికి విపిఆర్ ఉచిత నేత్ర సేవలు ఒ వరంగా భావిస్తున్నారు. ఉచిత వాటర్ ప్లాంట్లు వృద్ధులకు వికలాంగులకు ఎలక్ట్రిక్ ట్రై సైకిళ్ల పంపిణీ ఈ నేత్ర సేవలపై బాధిత కుటుంబ సభ్యులు గ్రామస్తులు వారికి అభినందనలు తెలుపుతున్నారు. ఈ అవకాశాన్ని పంచాయతీ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో నాయకులు బొజ్జ శ్రీనివాసులు, గ్రామ పంచాయతీ కమిటీ సభ్యులు, కస్తూర్, బూత్ ఇన్‌ఛార్జ్‌లు, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రూ.40వేలు ఆర్థికసాయం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో జబీవల మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు శ్రీ సాంబశివ ఫౌండేషన్ ట్రస్టు అధినేత కావలి పరమేశ్వరరెడ్డి శుక్రవారం మున్సిపల్ పరిధిలోని 4 కుటుంబాల వారికి ఆర్థిక సహాయం అందచేశారు. 3వ వార్డుకు చెందిన సిద్ధంశెట్టి పెంచలబాబు, 7వ వార్డుకు చెందిన షేక్.ఆయేషా, 9వ వార్డుకు చెందిన గడ్డం యల్లమ్మ, 23వ వార్డుకు చెందిన చాట్ల వెంకటయ్యలు మతి చెందడంతో వారి కుటుంబ సభ్యులకు రూ.10వేల వంతున మొత్తం నాలుగు కుటుంబాల వారికి రూ.40వేలు ఆర్థిక సహాయం అందచేశారు. ట్రస్టు సభ్యులు రాంపల్లి ప్రసాద్ రెడ్డి, కె వి శేషారెడ్డి ఉన్నారు.

పలుచోట్ల మెగా పేరెంట్స్ - టీచర్స్ డే

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణం వెంగళరావు నగర్ 18వ వార్డు మున్సిపల్ హైస్కూల్లో జరిగిన మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్‌లో చీఫ్ గెస్ట్‌గా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, విశిష్ట అతిథిగా కావలి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌ఛార్జి అళహరి సుధాకర్, కావలి ఎంఎల్ఎ కావ్య కృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అళహరి సుధాకర్ మాట్లాడుతూ ఉమ్మడి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న మెగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో ఎంతోమంది పిల్లలు చదివించడానికి ప్రయివేటు స్కూలు ఫీజులు కట్టలేక బాధపడుతున్న వారికి ఉమ్మడి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న సౌకర్యాలను మీరు మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివిస్తున్నారన్నారు. ఒక విద్యార్థిని మాట్లాడుతూ పదవ తరగతి చదవలేని అనుకుంటున్న తరుణంలో ప్రభుత్వ సాయంతో చదువు కొనసాగుతున్నానని కళ్లు నీరు పెట్టుకున్న అమ్మాయిని చూసి నా కళ్ళు చెమ్మగిల్లాయని మరింతమంది పిల్లలు చదువుకొని వృద్ధిలోకి రావాలని కోరుకుంటున్నానన్నారు. అదే క్రమంలో ప్రిన్సిపల్ అడిగిన సదుపాయాలను ఫండ్స్ ఇవ్వాల్సిందిగా కలెక్టర్‌ను కోరారు. తక్షణ ఎంఎల్ఎ ఆతిథ్యంలో మీరు అడిగిన అన్ని సౌకర్యాలు కల్పిస్తాం భరోసా ఇస్తూ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : మండలంలోని విశ్వనాథరావుపేట పంచాయతీలో ఉన్న జెడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాలలో శుక్రవారం 'పేరెంట్ డే' కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కావలి ఎంఇఒ డైరెక్టర్ లేళ్లపల్లి సుధీర్ బాబు పాల్గొని పాఠశాల వనంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో విశ్వనాథరావుపేట సర్పంచ్ పెండూరి మంజుల, ప్రధానోపాధ్యాయ రాలు బి.నీరజ, పిడి నరసింహమూర్తి, సభ్యులు చిలక జయరామయ్య, పాఠశాల చైర్మన్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండలం చిరమన గ్రామ కంచర్ల శేషయ్యనాయుడు మెమోరియల్ జెడ్‌పిహెచ్‌ఎస్ స్కూల్లో ఎస్ఎంసి చైర్మన్ కంచర్ల శ్రీధర్ నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా పేరెంట్స్ 3.0 కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఇఒ-2 సాయి ప్రసాద్, కంచర్ల శేషయ్య నాయుడు మెమోరియల్ ట్రస్ట్ తరఫున శ్రీధామలు నాయుడు ఆదేవిరంగా స్కూల్ హెడ్మాస్టర్ ఎ.వాణి, ఉపాధ్యాయులు విద్యార్థిని తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పోలేపల్లి వెంకటేష్ రెడ్డి, మలినేని ప్రశాంత్ చౌదరి, పాల్గొని స్కూలుకు సంబంధించిన అన్ని విషయాల్లో తమవంతు సహకారాలు అందిస్తామని హామీనిచ్చారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులు ఉన్నత శిఖరాల అధిరోహించాలని ఆత్మకూరు ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఆత్మకూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఎంఇఒ ఆంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పిఎంశ్రీ పథకం కింద ఏర్పాటు చేసిన ఒకేషనల్ కోర్సుల ల్యాబ్‌ను సందర్శించారు. అనంతరం విద్యార్థుల నైపుణ్యంతో రూపొందించిన వివిధ మోడళ్లతో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను 20వ వార్డు కౌన్సిలర్ సురా భాస్కర్ రెడ్డితో కలిసి పరిశీలించారు. విద్యార్థులు తయారుచేసిన ఆకృతుల గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : మండలంలోని సర్వాయ పాలెం జిల్లా ప్రజా పరిషత్ హైస్కూల్లో హెచ్‌ఎం వి.వెంకటేశ్వర్లు అధ్యక్షతన శుక్రవారం 3.0 మెగాపేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు తోట. వెంకటేశ్వర్లు పాఠశాల విద్యా పురోగతిపై నివేదిక సమర్పించారు. ఈ సమావేశంకు ముఖ్య అతిథిగా ఎం.పి.డి.ఒ. సి.హెచ్.శ్రీదేవి మాట్లాడుతూ విలువలతో కూడిన విద్యను అభ్యసించాలన్నారు. కార్యక్రమానికి ఎస్ఎంసి చైర్మన్ ఎన్.మధుసూధన్, సర్వాయపాలెం ఎంపిటిసి జంపాని. శ్రీనివాసులు, పిహెచ్‌సి డాక్టర్, డిడిపా రెడ్డి, పంచాయతీ సెక్రెటరి రామకృష్ణ, వెల్ఫేర్ అసిస్టెంట్ రామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు : ప్రభుత్వ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం 3.0 కార్యక్రమం శుక్రవారం మండల కేంద్రంలోని ఎస్‌సి పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపిడిఒ. నాగేంద్ర ప్రసాద్, ఎంఇఒలు తిరుపతయ్య, ధనలక్ష్మి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఎంసి చైర్మన్ నాయక్, సరస్వమ్మ, ఉపాధ్యాయులు సుధాకర్, ప్రసాద్ తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - ఉదయగిరి : ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్ టీచర్స్ ఆత్మీయ సమావేశం పిటిఎం 3.0 కార్యక్రమం ఎంతో ఉత్సాహకరంగా, విజ్ఞాన పూర్వకంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా శాసనసభ్యులు కాకర్ల సురేష్, సతీమణి కాకర్ల ప్రవీణ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంఇఒ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు మండల కమిటీ అధ్యక్షులు బయన్న మైనార్టీ నాయకులు రియాజ్, స్కూల్ చైర్మన్ కూటమి నాయకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేది గురువులేనని, సమాజ మార్పుకు విద్య పునాది అని నెల్లూరు పార్లమెంటరీ కార్యనిర్వాహక కార్యదర్శి పొన్నెబోయిన చెంచుకిషోర్ యాదవ్ అన్నారు. ఆదెమ్మసత్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్య అతిథి హాజరయ్యారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజాశక్తి-దగదర్తి : మండలంలోని పరిధిలోని అనంతవరం పంచాయతీకి చెందిన లైన్స్ నగర్ కాలనీలో స్థానిక ప్రాథమిక పాఠశాల అనంతవరం (లయన్స్ నగర్)లో మెగా పేరెంట్స్ ఉపాధ్యాయుల 3.0 కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంఎల్ఏ బీద రవిచంద్ర ఆయన మాట్లాడారు. దగదర్తి జిల్లా ఉన్నత పాఠశాలలో తహశీల్దార్ పి.కృష్ణ, ఎంపిడిఒ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఎంఇఒలు భాస్కర్, విజయరత్నం, టిడిపి నాయకులు మంద.శ్రీనివాసులు, ఎస్ఎంసి చైర్మన్ నరేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.ఆదిశేషయ్య, ఉపాధ్యాయురాలు సునీత, ఇతర టిడిపి నాయకులు, ఎస్ఎంసి సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలోని గౌరవరం ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ 3.0 ఆత్మీయ సమావేశం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవరం సర్పంచ్, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి శాఖమూరి సుబ్బారావు పాల్గొని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం కోసం ప్రతి క్లాస్‌కు ఒక టీచర్‌ను ఏర్పాటు చేశారన్నారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కొడవలూరు : విద్యాశాఖలో విప్లవాత్మక మార్పులు తీసుకొని రావడంలో మంత్రి నారా లోకేష్ సఫలీకృతం అయ్యారని ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కొనియాడారు. నార్త్ రాజుపాలెంలోని జెడ్‌పి ఉన్నత పాఠశాలలో గురువారం జరిగిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ స్ఫూర్తిరెడ్డి, ఎంపిడిఒ సుబ్బారావు, హెడ్‌మాస్టర్ ఒబులేసు, ఎంఇఒలు ప్రసన్న కుమారి, అంకయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండలంలో ఆంధ్రప్రదేశ్‌లో విద్యాశాఖ తరఫున కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశము 3.0 ఘనంగా నిర్వహించారు. ఎఎస్‌పేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముఖ్య అతిథిగా మండల కోఆప్షన్ సభ్యులు సయ్యద్ సందాని భాషా, పాఠశాల హెచ్‌ఎం రుక్మిణి ఆధ్వర్యంలోనూ, చిరమణ కంచర్ల శేషయ్య నాయుడు మెమోరియల్ హైస్కూల్లో టిడిపి నాయకులు శ్రీధర్ నాయుడు, స్కూల్ హెచ్‌ఎం వాణి, పూర్వ విద్యార్థులు పోలేపల్లి వెంకటేశు, మలినేని ప్రశాంత్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం నేతల అక్రమ అరెస్టులపై ఖండన

ప్రజాశక్తి-అనంతసాగరం

రాష్ట్ర ప్రభుత్వం పెట్టుబడిదారులకు కారు చౌకగా భూములు కట్ట బెట్టడానికి చేవూరు, రావూరు, ఆనెమడుగు, గ్రామాలలో బలవంతంగా భూ సేకరణ చేసిశుక్రవారం బిపిసిఎల్ కంపెనీకి భూమి పూజ చేసే సందర్భంగా కందుకూరు, కావలి ప్రాంతాల్లో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు తాళ్లూరు మాల్యాద్రి మారుపూడి రాధాకృష్ణయ్య కందుకూరు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎస్‌కె గౌస్, సిఐటియు నాయకులు జివిబి కుమార్, వ్యవసాయ కార్మికసంఘం కార్యకర్తలను అరెస్టులు చేసి గృహ నిర్బంధించడం దారుణమని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మంగళ పుల్లయ్య అన్నారు. ఈ అక్రమ అరెస్టులను, గృహ నిర్బంధాలను ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఖండించింది. అక్రమ అరెస్టులు నిర్బంధాలతో ప్రజలను భయపెట్టి పచ్చని పంట పొలాలను కారుచౌకగా పెట్టుబడిదారులకు కట్టబెట్టడానికి కూటమి ప్రభుత్వం పూనుకున్నదని భూములు కోల్పోతున్న రైతులకు సరైన నష్టపరిహారం ఇవ్వకుండా నిబంధనలు పాటించకుండా, నామమాత్రంగా నష్ట పరిహారం ఇచ్చి బలవంతంగా భూములు లాక్కోవడం దుర్మార్గమన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : కార్పొరేట్ సంస్థలకు వ్యతిరేకంగా పోరాటానికి సిద్ధమైన రాష్ట్ర కమిటీ సభ్యులు తాళ్లూరు మాల్యాద్రిని అర్ధరాత్రి హౌస్ అరెస్టు చేయడం హేయమైన చర్యని బోగోలు మండల సిపిఎం శాఖ సీనియర్ నాయకులు తుమ్మల వెంకయ్య పేర్కొన్నారు. బోగోలు మండలంలోని సిపిఎం కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో నిర్వహించి ఆయన మాట్లాడుతూ రామాయపట్నం పరిసర ప్రాంతాలైన రుద్రకోట, చెన్నారాయునిపాలెం, పెద్ద పట్టపాలెం, చుట్టుపక్కన పలు గ్రామాలను కార్పొరేట్ సంస్థలు భూ సేకరణ కార్యక్రమాన్ని చేస్తున్నారు. అక్కడ నివసిస్తున్న ప్రజలు, రైతులు భూ సేకరణను వ్యతిరేకిస్తూ ఆందోళన చేస్తున్నారు. వారికి మద్దతుగా వ్యవసాయ కార్మిక సంఘం తరపున సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు తాళ్లూరు మాల్యాద్రి సిద్ధమవడంతో అర్ధరాత్రి సమయంలో పోలీసులు ఇంటికి వెళ్లి హౌస్ అరెస్ట్ చేయడం హేయమైన చర్య అని, దానిని ప్రజలు తీవ్రంగా ఖండిస్తున్నారన్నారు. కార్యక్రమంలో బోగోలు మండల సిఐటియు అధ్యక్షులు చల్ల నరహరి, మండల సిఐటియు కార్యదర్శి బాదుల్లా, మండల సిఐటియు ఉపాధ్యక్షులు ఎస్‌కె అన్వర్ భాషా, కడనూతల శాఖ కార్యదర్శి పోట్లూరి శ్రీనివాసులు, విశ్వనాథరావుపేట కార్యదర్శి ఎన్.రామయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు తుమ్మల సీనయ్య, తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **KYPU RAMACHANDRAIAH** (Old name) mentioned in my wife (**KAIPU KUMARI**) passport No B7688003) resident at Main road, Podalakuru, Nellore District, 524345, Andhra Pradesh, Hereby declare that I have changed my name as **KAIPU RAMACHANDRA REDDY** (New name) **S/o KAIPU RAMANA REDDY**, I further declare that names are one and the same person.

CHANGE OF NAME

I, MENTA SATYA BABU, S/o MENTA SRINIVASA RAO inform you all that my father name is MENTA SREENIVASA RAO (Old Name) Resident of 8-2-205,Anakatta Road, Ranganayakulapet, Nellore- 524002,SPSR Nellore District,A.P.hereby declare that my father correct name as

MENTA SRINIVASA RAO
(New Name)
Henceforth, my father name will be known as
MENTA SRINIVASA RAO
for all purposes.

CHANGE OF SURNAME

I, **KYPU RAMACHANDRAIAH** (Old Surname) mentioned in my wife **(KAIPU KUMARI)** passport No B7688003) resident at Main road, Podalakuru, Nellore District, 524345, Andhra Pradesh, Hereby declare that I have changed my surname as **KAIPU RAMACHANDRA REDDY** (New Surname) **S/o KAIPU RAMANA REDDY**, I further declare that surnames are one and the same person.

జనరల్ నోటీసు

మా క్లయింటు **మానికొండ వరమ్మ, భర్త కొండయ్య,** శామీరపాలెం గ్రామం, కందుకూరు మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా. సంజాయిషీ మేరకు ఇచ్చిన జనరల్ నోటీసు.

మా క్లయింటు **తే26-10-2015 న దాక్యుమెంటు నెం.4804/2015** క్రింద కందుకూరు గ్రామ స.నెం. 219/1లోని, 3వ నెంబరు ప్లాటు, సుమారు 39 గదుల 24 చ.అడుగులు లేదా య.0.06 1/2 సెంట్లు విస్తీర్ణము గల ఇంటి ప్లాటును లింగసముద్రం మండలం, వి.ఆర్. కోట గ్రామ కాపురస్తుడు ఉన్నం మాలకొండయ్య, తండ్రి నరశింహం గారి వద్ద కొనుగోలు చేసి, అనుభవములో ఉన్నారు. సదరు డాక్యుమెంటుకు లింకు డాక్యుమెంట్లు అయిన డాక్యుమెంట్ నెం.410/1986 మరియు 3011/1984, కందుకూరు ఆర్.టి.సి. బస్టాండు సమీపములో జెరాక్స్ షాపు వద్ద తే25-11-2025దిన ఉదయం సమయంలో పోయినవి. ఎంత ప్రయత్నించిననూ ప్రయోజనము లేదు. ఎవరికైనా పై డాక్యుమెంట్లు దొరికినయెడల మొబైల్ నెం. **63043 25609** కు తెలియజేయగలరు.

బి.సాయి శంకర్
అడ్వకేట్, కందుకూరు.

In the Court of the Principal Junior Civil Judge : Nellore.
O.S.No. 654 / 2025

Canara Bank Formally Known as Syndicate Bank,
Rep. by its **Branch Manager,**
Aditya Nagar Branch, Nellore City. - Plaintiff
Vs
Damodar Himabindu - Defendant

Notice

To,
Damodar Himabindu,
W/o **Damodar,**
D.No. 26-2-22, Current Office Center,
Maguntalayout,
SPSR Nellore District-524003.

పై నెంబరున వాది మీ నుండి లోన్ బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే05-01-2026ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

Sk. Yasdani, B.Com., L.L.B.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **94403 90245**

In the Court of the Principal Junior Civil Judge : Nellore.
O.S.No. 91 / 2025

Canara Bank, Dargamitta Branch, Nellore City. **Erstwhile Syndicate Bank,** Rep. by its **Branch Manager,** - Plaintiff
Vs
1. Kareti Kowsalya
and another - Defendants

Notice

To,
D1. Kareti Kowsalya, W/o **Suresh,**
Sundaraiah Colony, D-Block, Nellore,
SPSR Nellore District.
D2. K.Rajaharendran,
S/o **Perumal Krishnaswami,**
H.No. 16/02/82, Pogathota,
Beside Raghava cini Complex, Nellore,
SPSR Nellore District.

పై నెంబరున వాది మీ నుండి లోన్ బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే05-01-2026ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

Sk. Yasdani, B.Com., L.L.B.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **94403 90245**



విశ్రాంత ఉపాధ్యాయుడు మృతి

ప్రజాశక్తి-అనంతసాగరం : విశ్రాంత ఉపాధ్యాయుడు అత్తపూరు రహిమాన్ అనారోగ్యంతో నారాయణ వైద్యశాలలో వైద్యం తీసుకుంటూ గురువారం మృతి చెందారు. 1984లో ఉపాధ్యాయ వృత్తిలో ప్రవేశించి 36 సంవత్సరాలు సుదీర్ఘకాలం ఉపాధ్యాయ వృత్తిలో రాపూరు, ఆత్మకూరు, ఎఎస్‌పేట, సంగం మండలాలలో ఉపాధ్యాయుడిగా పనిచేసి గ్రామాలలో పాఠశాలకే కాక ప్రజలతో కూడా సత్సంబంధాలను కొనసాగిస్తూ గ్రామ అభివృద్ధి కోసం పాటుపడ్డారు. వామపక్ష భావజాలంతో విద్యార్థి దశ నుంచే ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘంలో చురుకైన కార్యకర్తగా పనిచేస్తూ ఉపాధ్యాయ వృత్తిలో ప్రవేశించిన తర్వాత ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్‌లో, జన విజ్ఞాన వేదిక సభ్యునిగా అక్షరాస్యత సారాయి సామాజిక ఉద్యమాలలో చురుకైన పాత్ర పోషించారు. వీరి తండ్రి అబ్దుల్ ఖాదర్ మార్క్సిస్ట్ పార్టీ సానుభూతిపరులుగా ఉన్నారు. వామపక్ష భావజాల కుటుంబ నేపథ్యంలో అత్తావూరు రహిమాన్ వామపక్ష భావజాలంతోనే పెరిగారు. వారి మృతి విచారకరం. వారి కుటుంబసభ్యులకు సిపిఎం పూర్వ జిల్లా కార్యదర్శి చంద్ర రాజగోపాల్, మంగళ పుల్లయ్య సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తమ ప్రగాఢ తెలియజేశారు.

సాగునీరు విడుదల

ప్రజాశక్తి-ఉదయగిరి : మండలంలోని గండిపాలెంలో పొన్నెబోయిన చెంచురామయ్య జలాశయం నుండి సాగునీటి విడుదలను శాసనసభ్యులు కాకర్ల సురేష్, సతీమణి కాకర్ల ప్రవీణతో కలిసి రిజర్వాయర్ గేట్లను ఎత్తి రైతుల పంట పొలాల కోసం నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ముందుగా ఎంఎల్ఎ కాకర్ల సురేష్, సతీమణి కాకర్ల ప్రవీణ గండిపాలెం ప్రాజెక్ట్ వద్దకు రావడంతో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, నాయకులు వారిని సాంప్రదాయబద్ధంగా ఘనస్వాగతం పలికారు. అనంతరం గంగమ్మ తల్లికి పసుపు, కుంకుమలు, చీర సారె సమర్పించి సంప్రదాయరీతిలో పూజలు నిర్వహించారు. పంటలు పుష్కలంగా పండాలని, రైతుల జీవితాలు అభివృద్ధి చెందాలని ఆశీర్వాదాల మధ్య, ఎమ్మెల్యే దంపతుల చేతుల మీదుగా ప్రాజెక్ట్ గేట్లు ఎత్తి గండిపాలెం రిజర్వాయర్ నుండి 8వేల ఎకరాలకు సాగునీటిని విడుదల చేశారు. దీంతో రైతుల్లో ఆనందం వెల్లివిరిసింది. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి పొన్నెబోయిన చెంచలబాబు యాదవ్, మండల కన్వీనర్ సిహెచ్ బయన్న, నీటిసంఘం అధ్యక్షులు వెంకటసుబ్బయ్య, సొసైటీ అధ్యక్షులు వెంకటస్వామి, గ్రామ కమిటీ అధ్యక్షులు నరసింహరావు, యువ నాయకులు సాయి, వివేక్, మైనార్టీ నాయకులు రియాజ్, రాజా, నరసింహులు, ప్రజాప్రతినిధులు, రైతులు, నాయకులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి రెడ్‌క్రాస్ సాయం

ప్రజాశక్తి-కావలి : అల్లూరు మండలం సింగపేట చెలిక సంఘానికి చెందిన ఏకుల చిన చెంచయ్య, వెంకమ్మ దంపతుల ఇల్లు ఇటీవల అగ్నిప్రమాదానికి గురైంది. అసోసియేషన్ ఫర్ ది రూరల్ డెవలప్మెంట్ (ఎఆర్‌డి) సంస్థ వ్యవస్థాపకులు బషీర్ సూచన మేరకు వారికి కావలిలో రెడ్‌క్రాస్ తక్షణ సహాయం అందజేశారు. నూతన దుస్తులు, దుప్పట్లు, వంటపాత్రల సెట్ అందజేశారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ విపత్తు నిర్వహణ విభాగం కన్వీనర్ జనిగర్ల మనోహర్, రెడ్‌క్రాస్ బాధ్యులు డి రవిప్రకాష్, కె హరినారప రెడ్డి, బెజవాడ ప్రసన్నకుమార్, బిఎస్ ప్రసాద్ పాల్గొన్నారు.

CHANGE OF SURNAME

I, **KYPU KUMARI** (Old Surname) **W/o KAIPU RAMACHANDRA REDDY,** resident of Main road, Podalakuru , Nellore District, 524345, Andhra Pradesh, I changed my surname to **KAIPU KUMARI** (New Surname). henceforth I will be knows as **KAIPU KUMARI.**

ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది

గుంటూరు జిల్లా, గుంటూరు టౌన్ నందలి బృందావనం గార్డన్స్ కాపురస్తుడు **1. చీర్లదిన్నె పెదనరసయ్య గారి కుమారుడు రాములు,** సదరు టౌన్ నందలి రామానుజ కూటం వీధి, జాలయ్య కాలేజి వెనుక వైపున కాపురస్తుడు **2. చీర్లదిన్నె మాలకొండయ్య గారి కుమారుడు కొండయ్య గార్లకు** కందుకూరు సబ్ రిజిస్ట్రారు ఆఫీసు దాఖలా డాక్యుమెంట్ నెంబర్ 2388/2005 రు విక్రయ దస్తావేజుగా రిజిష్టరు కాబడిన ఒరిజినల్ దస్తావేజు మాలోని 2వ వారైన చీర్లదిన్నె కొండయ్య గారి తోడల్లుడు గారైన కరేటి చంద్ర మోహన్ గారి ఇంటి నుండి సదరు డాక్యుమెంటును తీసుకొని జెరాక్స్ సెంటర్‌కు వెళ్ళుతుండగా ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది. దొరికినవారు ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.

ఇట్లు
కరేటి చంద్రమోహన్, తండ్రి పెదకొండయ్య
10వ వార్డు, కోటారెడ్డి నగర్,
డోరు నెం.10-2-37 రు, కందుకూరు టౌన్,
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.
సెల్: నెం.**9848440289**

In The Court of the Senior Civil Judge : Kandukur
I.A.No. 53 / 2025
H.M.O.P.No. 28 / 2021

Perugu Vijaya - Petitioner/Respondent
Vs
Perugu Mahendra - Respondent / Petitioner

To,
Perugu Mahendra,
S/o **Narasimha Rao,** Mason Worker,
R/o Pokuru Village, V.V.Palem Mandal,
Old Prakasam District, A.P.,
SPSR Nellore District. A.P.

పై నెంబరున పిటిషనర్ మీ మీద పిటిషన్ (Under order 9, Rule 13 of C.P.C.) పరిహారముల నిమిత్తం పిటీషన్ దాఖలు చేసినందుకు మీకు నోటీసు నిమిత్తం **తేది: 08-12-2025** కి వాయిదా వేసివున్నారు. వాయిదా రోజు **ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 08-12-2025
కందుకూరు

వై.సాంబశివరావు
పిటిషనర్ తరపు అడ్వకేటు,
కందుకూరు.

In The Court of the Senior Civil Judge : Kandukur
I.A.No. 52 / 2025
H.M.O.P.No. 28 / 2021

Perugu Vijaya - Petitioner/Respondent
Vs
Perugu Mahendra - Respondent / Petitioner

To,
Perugu Mahendra,
S/o **Narasimha Rao,** Mason Worker,
R/o Pokuru Village, V.V.Palem Mandal,
Old Prakasam District, A.P.,
SPSR Nellore District. A.P.

పై నెంబరున పిటిషనర్ మీ మీద పిటిషన్ (Under Section 5 of Limitation Act) పరిహారముల నిమిత్తం పిటీషన్ దాఖలు చేసినందుకు మీకు నోటీసు నిమిత్తం **తేది: 08-12-2025** కి వాయిదా వేసివున్నారు. వాయిదా రోజు **ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 08-12-2025
కందుకూరు

వై.సాంబశివరావు
పిటిషనర్ తరపు అడ్వకేటు,
కందుకూరు.

In the Court of the Principal Junior Civil Judge : Nellore.
O.S.No. 1053 / 2024

Godavari Urban Multi State Credit Co-Operative Society Ltd., Nanded, Nellore Branch, Rep. by its Nellore **Branch Manager** - Plaintiff
Vs
1. Thunga Surendra Kumar
and 2 others - Defendants

Notice

To,
D1. Thunga Surendra Kumar, S/o Late **Phakeerswamy Reddy,** D.No.27-1-803, Kopparapuvari Street, Near Geethanjali High School, Balaji Nagar, Nellore - 524002.
D2. Shaik Javeed (Gurantor-I)**,** S/o **Shaik Sandhani,** 858, Iskadonka, Ranganayakulapeta, Nellore-524001.
D3. Survepalli Jithendra, (Gurantor-II)
S/o **Subramanyam,** D.No. 12/896-a,
Vakas Road, BED College, Santhapeta, Nellore.

పై నెంబరున వాది మీ నుండి లోన్ బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే30-12-2025ది**కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

ఆర్.ఎన్.సునీత
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.

పూడిపోయిన ఎల్లవ కాలువ..!

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

కాలువలో పూడిక పేరుకుపోవడం తో తీవ్ర ఇబ్బందులు పడుతున్నా మని రైతులు అధికారులకు ఎన్నో సార్లు మొరా ఎట్టు కున్నారు. అయి నా అధికార యంత్రాంగం స్పందించలేదు. దాంతో చేసేదిలేక ఎట్టకేల కు రైతులు నడుంబిగించి సొంత ఖర్చులు వెచ్చించి ఎల్లవ కాలువ లో పూడికి తీత పనులు చేపట్టన వైన మిది. వివరాల్లోకి వెళితే...తోటపల్లి గూడూరు మండలం, ఇస్కపాలెం పం చాయతీ పరిధి నుంచి తోటపల్లి చెరువుకు వెళ్లే ఎల్లవ (పారుదల) కాలువ పూర్తిగా పూడిపోయింది. సుమారు ఒక కిలోమీటర్ దూరం వరకు కాలువ పూడిపోయింది. ఈ కాలువ కింద 50 నుంచి 75 ఎకరా ల వరకు రైతులు వరి సాగు చేపడు తున్నారు. అంతేకాకుండా అటు పారుదల, ఇటు ఎల్లవ నీరు చెరువుకు చేరేందుకు ఈ కా లువ ఉపయోగ ప డుతోంది. ఈ నేపథ్యంలో రైతులు స మస్యను పలుమార్లు నీటి పారు దల శాఖ అధికారుల దృష్టికి తీసు కెళ్లారు.అధికారుల నుంచి ఎటు వంటి స్పందన కనిపించ లేదు.

రబీ సీజన్ ప్రారం భం కావటం తో రైతులు దుక్కులు దున్ని పొలా లను వ్యవసాయానికి సిద్ధం చేస్తు న్నారు. కాలువ పూడికతీ త పనులు చేపట్టకుండా వ్యవసాయ పనులు ఎలా చేపట్టాలో అర్థం గాక రైతులు ఆందోళన చెం దుతు న్నారు. అధికారులను నమ్ముకొంటే నిండా ముని గిపోతామని భావించి న ఇస్కపాలెం గ్రామ రైతులు తమ సొంత ఖర్చుతో సుమారు 1 కి.మీ దూరం పంట కా లువ పూడికతీత పనులు చేపట్టారు. జేసీబీకి గంటకు రూ. 2వేలు చొప్పున సొంత సొమ్ము చెల్లించి రైతులు కా లువను శుభ్రం చేసుకుంటున్నారు. కాగా అన్నదాత సం క్షేమమే ప్రధాన అజెండాగా వ్యవ సాయానికి పెద్ద పీట వేస్తున్నట్లు కూ టమి ప్రభుత్వం ఊదరగొడుతుంది. పెద్ద పీట అంటే కాలువలు పూడిక తీయకపోవడమేనా అని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఏదేమైనా "ఎవరో వస్తారు..ఏదో చేస్తారు"..అన్న చం దం గా అధికారుల కోసం ఎదురు చూడకుండా సొంత ఖర్చులు వెచ్చించి కాలువను శు భ్రం చేసుకొంటున్న అన్నదాతలను గ్రామస్తులు అభినం దిస్తున్నారు.

రోడ్డుపై తెగిపడ్డ హెచ్.టి. విద్యుత్ లైన్లు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

నడి రోడ్డుపై హై టెన్షన్ (హెచ్.టీ. విద్యుత్ లైన్లు తెగి ప డ్డాయి. ఇలా తరచుగా తెగి పడుతున్న హెచ్. టీ. లైన్ల గురించి అధికారులు అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరి పట్ల సిపిఎం నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వివరాల మేర కు.. తోటపల్లి గూడూరు మండలం నరుకూరులో హెచ్. టీ. విద్యుత్ లైన్ తెగి జనసంచారు ప్రాంతంలో పడింది. అదృష్ట వశాత్తు ఎటువంటి ప్రాణాపాయం సంభవించలే దు. కాగా నరుకూరు గ్రామంలో గత కొన్ని సంవత్సరా లుగా 11 కెవి విద్యుత్ వైర్లు, వైర్లలో పట్టత్వం కోల్పోయి తెగి కింద పడిపోతున్నాయి. అదే విధంగా శుక్రవారం ఉ దయం 11 కేవి వైర్లు తెగి రోడ్డు మీద పడ్డాయి. అయితే ఇలా ఎన్నో సందర్భాల్లో విద్యుత్ లైన్లు తెగిపడుతున ప్పటికీ ఏఈ పట్టించుకోకుండా పోవడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వైర్లు మార్చక ోవడంతో ఎప్పు డు ఎటువంటి ప్రాణా పాయం సంభవిస్తుందోనని స్థాని కులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. వైర్లు తెగి రోడ్డు మీద పడిన సమాచారాన్ని సిపిఎం నాయకులు మారుబోయిన రాజా ఫోన్ ద్వారా అధికారి అందజేశారు. విద్యుత్ లైన్లు మార్చాలంటే 10 లక్షలు ఖర్చు అవుతుంది తానేమి చేయలేనంటూ నిర్లక్ష్యం గా ఇచ్చిన సమాధానంతో గ్రామస్థులు అవాక్కయ్యారు. దాంతో ప్రజల ప్రాణాలంటే అంత అలుసా అంటూ రా జా ఏఈని నిలదీశారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆ డుతున్న ఏఈ పెంచల ప్రతాప్ పై చర్యలు తీసుకోవాల ని,తుప్పుపట్టినహెచ్. టీ లైన్లను యుద్ధప్రాతిప దిన మార్చాలని లేకపోతే ఆందోళన చేపడుతామని రా జా హెచ్చరించారు

బిపిసిఎల్‌తో 12 వేల మందికి ఉపాధి

ప్రజాశక్తి-గుడ్లూరు రూరల్

బిపిసిఎల్ వంటి ప్రభుత్వ రంగ సంస్థ నెల్లూరు జిల్లాకు రావడం గొప్ప విశేషం అందులో స్థానిక యువతకు తొలి ప్రాధాన్యతనిచ్చి ఉపాధి అవకాశాన్ని కల్పించడం జరుగుతుందని కలెక్టర్ హిమాన్షు శుక్లా అన్నారు. నెల్లూరు జిల్లా గు డ్లూరు మండలం, చేవూరు వద్ద నూతనంగా నిర్మంచనున్న బిపిసిఎల్ ప్రాజెక్టుకు ప్రజాభిప్రాయ సేకరణ సభ శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బీపీసీఎల్ అనేది కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థఅని వారు బ్యాంకుల నుండి ఎటువంటి అప్పులు తీసుకోవాల్సిన అవసరం లేదన్నారు. లక్ష మూడు వేల కోట్ల రూపాయల సొంత నిధులతో రిఫైనరీ ప్లాంటు ఏర్పాటు చేయడం అభినంద నీయమన్నారు. కార్యక్రమంలో చేవూరు, రావూరు, చెన్నయ పాలెం, రుద్రకోట తదితర గ్రామాల నుండి ప్రజలు విస్తత స్థాయిలో పాల్గొని విలువ గల ప్రశ్నలు సంధించ డంతోపాటు క్రమ పద్ధతిలో వ్యవహరించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. ప్రజలు స్థానిక శాసనసభ్యులు లేవనెత్తిన పలు అంశాలు మొత్తం రికార్డు చేయబ డిందని సదురు రికార్డు రూపంలో రాష్ట్ర కేంద్ర ప్రభుత్వానికి పంపిస్తామన్నారు.. సరైన నివేదికన ఆధారంగా రాతపూర్వకంగా అందరికీ తెలియజేస్తామన్నారు. బిపిసిఎల్ వంటి ప్రభుత్వ రంగ సంస్థ మోసపూ రితమైనది కాదని ఈ కంపెనీ వల్ల రాబోయే 25 ,30 ఏళ్లలో గణనీయమైన అభివృద్ధి జరుగుతుందని అభిప్రాయపడ్డారు.

గుడ్లూరులో వీధి దీపాలు వెలిగించరూ..

ప్రజాశక్తి-గుడ్లూరు: గుడ్లూరులో వీధి దీపాలు వెలిగించాలని సీనియర్ సిపిఎం నాయకులు రైతు సంఘం అధ్యక్షులు దామా కృష్ణయ్య పంచాయితీ అధికారులకు శుక్రవారం విజ్ఞప్తి చేశారు స్థానిక సినిమా హాలు సెంటర్ నుంచి పాత రైసు మిల్లు మీదుగా ఉన్న వీధులలో గత కొంతకాలంగా విద్యుత్ దీపాలు వెలగలేదని దీంతో అంధకారం నెలకొన్నదని స్థానికులు ప్రధాన బజారుకు రావడానికి జంగుతు న్నారని ఈ ప్రాంతంలో వెంటనే వీధి దీపాలు వెలిగించాలని ఆయన అధికారులకు తెలియజేశారు వీధి దీపాలు వెలగక పోవడం వలన విషపురుగులు గుర్తించటానికి వీలు లేకుండా పోయిందని పారిశుద్ధ్యం అధ్వానంగా తయారైందని సైడ్ కాలవలో పూడిక తీయకపోవటం వలన మురుగు పేరు కొనిపోయి దుర్గంధం ఎదగలుతుందని ఫలితంగా దోమలు విపరీతంగా పెరిగి జ్వరాలకు కారణం అవుతున్నాయని మురుగు ను తొలగించ బ్లీచింగ్ పిచికారి చేయాలని అధికారుల దష్టికి తీసుకువచ్చారు పంచాయతీ అధికారులు పెంచి వేసి వసూలు చేస్తున్నారని స్లాబులు ప్రకారం వసూలు చేయకుండా బిల్డింగుకి రేకుల షెడ్ కి ఒకే విధమైన పన్ను వసూలు చేయడం దారుణంగా ఉందని స్థానిక పంచాయతీ కార్యాలయం దగ్గర ఇంటి పన్ను వసూలు పై వివరాలు బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు

అధికారులతో తహశీల్దారు సమీక్ష

ప్రజాశక్తి-దగదర్తి: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ అధికారులతో సమావేశాన్ని తహశీల్దార్ పి.కృష్ణ శుక్రవారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి రైతుకు ప్రభుత్వం నుంచి వచ్చే అన్నదాత సుఖీభవ, సబ్సిడీ విత్తనాలు, సబ్సిడీ వస్తువులు, వడ్డీ రాయితీలు వన్ బి లేనందువల్ల రైతులు ప్రభుత్వం నుంచి వచ్చే పాలాలు అందకపోవడంతో రైతులు అధికారులు ఎవరైనా కానీ దాన్ని ఆసరా చేసుకుని రైతులనుంచి డబ్బులు వసూలు చేసినట్టు తెలిస్తే అట్టి వారిపై కఠిన చర్యలు తప్పవని వారి హెచ్చరించారు. కార్యక్రమంలో ఆర్ఐ ప్రియాంక, విఆర్ఒలు వేణు, బాలకోటయ్య, బాలనాగమ్మ, సీనయ్య, నరేష్, వసంత, నాగరాజు, దేవదాసు, కొటీశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ మృత్తికా దినోత్సవం

ప్రజాశక్తి-ఉదయగిరి ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ పరిధిలోని మేకపాటి గౌతమ్ రెడ్డి వ్యవసాయ కళాశాలలో ప్రపంచ మృత్తికా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జి.కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులకు తమ సందేశాన్ని ఇచ్చారు. కార్యక్రమంలో వివిధ విభాదధితులు డాక్టర్లు టి.గోపికృష్ణ, జి. రఘునాధ రెడ్డి, ఎన్. సునీత, ఎం.కిషన్ తేజ్, సహ భోధకులు జి. కె. సూర్యకృష్ణ, బిఎస్‌పి హానర్స్ వ్యవ సాయం మూడవ సంవత్స విద్యార్ధిని విద్యా ర్థులు కుమారి వి.హేమ, వై.శివగణేష్, రెండవ సంవత్సర విద్యార్థి ఎన్.వీర హరిచరణ్ రాజు ప్రసంగించారు.

ఎన్‌ఎస్‌ఎస్ స్పెషల్ క్యాంప్

ప్రజాశక్తి - కావలి: కావలిలోని విఎస్‌యు కళాశాలలోని ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎం.సుశీల యూనిట్-1 ఆధ్వర్యంలో దత్తత గ్రామమైన సిరిపురం గ్రామంలో 29/11/2025 నుండి 05/12/2025 ఏడు రోజుల పాటు ఎన్ ఎస్‌ఎస్ స్పెషల్ క్యాంప్‌ను నిర్వహించారు. ఈ స్పెషల్ క్యాంప్‌లో భాగంగా గ్రామంలోని సచివాల యంలోని సిబ్బందితో మొదటిరోజు కార్యక్రమం ప్రారంభించి, గ్రామంలో అంటువ్యాధుల నివారణ, పరిశుభ్రత, ప్రాముఖ్యత ప్లాస్టిక్ నివారణ వంటి విషయాలపై అవగాహన కార్యక్రమంను చేపట్టారు. కార్యక్రమంలో భాగంగా చివరి రోజు ముగింపు కార్యక్రమంలో గ్రామ సచివాలయ కార్యదర్శి, గ్రామ ఉపాధ్యక్షుడు జాలరావు అధ్యక్షత వహించి, వాలంటీర్లుకు సర్టిఫికెట్ అందజేశారు.

భోజన ప్యాకెట్లు వితరణ

ప్రజాశక్తి - కావలి:

పట్టణం కోఆపరేటివ్ కాలనీలో నివాసం ఉంటున్న సంయుక్త సేవా సంస్థసభ్యులు చిన్నారి సిహెచ్ శ్రీనిధి పుట్టిన రోజు సందర్భంగా శుక్రవారం సంయుక్త సేవాసంస్థ ద్వారా తుపాన్ నగర్లోని పేదలకు భోజనం ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంయుక్త సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ నిరుపేదలకు ఆకలి తీర్చిన చిన్నారి తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలుపుతూ ఉన్నామని తెలిపారు. అలాగే ఈ రోజుపుట్టినరోజు జరుపుకునే చిన్నారి సిహెచ్. శ్రీనిధికి సంయుక్త సేవాసంస్థ ద్వారా హృదయపూర్వక పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఉన్నామని, శ్రీనిధి ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని, ఆ భగవంతుడు చిన్నారికి మంచి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తూ ఉన్నామని తెలిపారు.

హత్యలతో జిల్లా ప్రజల భయాందోళన

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్

జిల్లాలో ఏదొక ప్రాంతంలో వరుస హత్యలు జరుగుతున్నాయని, ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ మున్నా ఆవేదన వ్యక్తం చేస్తూ ధ్వజమెత్తారు. స్థానిక సంతపేట సిపిఐ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గడిచిన కొన్ని నెలల నుంచి గంజాయి బ్యాచ్ ఆగడాలకు అదుపు లేకపోవడంతో పెట్రేగిపో తున్నారని ఆరోపించారు. గడిచిన కొన్ని నెలల క్రితమే నెల్లూరు నగరంలోని రంగనాయకుల పేట వద్దనున్న పెన్నానది బ్రిడ్జి వద్ద, జంట హత్య జరిగిందన్నారు. ఆ హత్యలు మరువక ముందే పెంచలయ్యను గంజాయి బ్యాచ్ హత్య చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. గంజాయి వాడకం ప్రమాదకరమని, పలు అవగాహన కార్యక్రమాలను నిర్వహించిన పెంచలయ్యను కిరాతకంగా హత్య చేయడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. ప్రతి గంజాయి బ్యాచ్ వెనక రాజకీయ నాయకుల అండదండలు ఉన్నాయని, తీవ్ర స్థాయిలో విమర్శలు ఉన్నాయన్నారు. గంజాయి రహిత జిల్లాగా మారేలా, నాయకులు, పోలీసు ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ నాయకులు రేవంత్, మీరాముదిన్, కరిముల్లా, బాబయ్య, గౌస్ బాషా తదితరులు పాల్గొన్నారు.

పిఎంపి సేవలు ఎంతో అభినందనీయం

ప్రజాశక్తి-నెల్లూరు: సమాజంలో పిఎంపి సేవలు అభినందనీయమని నారాయణ మెడికల్ గ్రూప్స్ ఎజిఎం చౌకచర్ల భాస్కర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం బుజబుజనెల్లూరు, పిఎంపి జిల్లా కార్యాలయంలో ఇటీవల కాలంలో పలు పురస్కారాలు అందుకున్న జిల్లా పి.ఎం.పి అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాల్ ను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మహాభారత్ పడుచూరు వెంకట సత్యనారాయణ (సత్యం) తదితరులు పాల్గొన్నారు.

పెంచలయ్య హత్యపై ప్రభుత్వం స్పందించాలి

ప్రజాశక్తి-నెల్లూరు : ప్రజానాట్యమండలి కళాకారుడు, సిపిఎం సభ్యుడు కె. పెంచలయ్య హత్య పై ప్రభుత్వం వెంటనే స్పందించాలని ఆర్‌పిఐ జిల్లా నాయకత్వం డిమాండ్ చేసింది. శుక్రవారం స్థానిక గాంధీ బొమ్మ ప్రాంతంలోని జిల్లా పార్టీ కార్యాల యం నందు పత్రికల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఎస్ కే మాబు మాట్లాడుతూ పెంచలయ్య గంజాయికి వ్యతిరేకంగా పోరాటాలు చేస్తుంటే గంజాయి మూకల చేతిలో అతి దారుణంగా హత్య గావించ బడ్డాడని ఆవేదన వ్యక్తం చేశారు.

నారుమళ్లు పరిశీలన

ప్రజాశక్తి-విడవలూరు

మండలంలోని చౌకచర్ల, తుమ్మగుంట, వావిళ్ల గ్రామాలలో దిత్వా సైక్లోన్ వల్ల నీట మునిగిన వరి నారుమడులను శుక్రవారం మండల వ్యవసాయ అధికారి, నాటిన వరి పైర్లను ఎంఎఓ సిహెచ్‌ఎస్ లక్ష్మి పరిశీలించారు. కార్యక్రమంలో రైతులకు వరి నారుమడిలో, వరి పైరులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. స్థానిక నాయకులు ఓగు నాగేశ్వరరావు, సుధాకర్ రెడ్డి, విఎఎ చాద్విక, అరుణ పాల్గొన్నారు.

ఎపి ఎన్‌జిఓ ఎన్నికల ఏకగ్రీవం

ప్రజాశక్తి-వింజమూరు

వింజమూరులో జరిగిన ఎపిఎన్‌జిఓ ఎన్నికల ప్రక్రియలో ఏకగ్రీవంగా వింజమూరు తాలూకా అధ్యక్షునిగా వెలుగోటు మధును ఎన్నుకున్నారు. ఎన్నికలు కలిగిరి, కొండాపురం, వింజమూరు తాలూకా సంబంధించి గజిటెడ్‌తో సంబంధించిన ఎన్నికలను వింజమూరు తాలూకా ఆఫీసులో నిర్వహించారు. ఈ ఎన్నికల్లో భాగంగా వెలుగోటు మధును అధ్యక్షునిగా రెండవసారి ఏకగ్రీవం ఎన్నుకున్నారు. అతనితోపాటు 11మంది సభ్యులను కూడా కమిటీ ఎన్నుకున్నారు. అనంతరం నూతన అధ్యక్షులు వెలుగోటి మధు మాట్లాడుతూ తనమీద నమ్మకంతో తనపైన గౌరవం ఉంచి తనను రెండవసారి అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు ఈ ఎన్నికల్లో పాల్గొన్న ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎన్‌జిఓలు ఎన్నికల అధికారులు ఎంప్లాయర్స్ పాల్గొన్నారు.